


# చిగురించని జీవితాలు

*

♦ రచన; కుమారి ఎ. వెంకటరత్నం ♦

*

ఆ రోజు ఆపరేషన్ చేసే రోజు. అనూరాధ ఒక రూమ్‌లో తెల్లటి బెడ్ మీద పడుకొంది. ఆమె జీవితం గం॥ మీద దొర్లుతున్నది. మూసిన కన్ను తెరవలేదు.

ఆపరేషన్ రూమ్ ఎంత హడావిడిగా, చిందరవందరంగా, వున్న సామాన్లు, పడివుంది. సిస్టర్సు తెల్లటి పాలమీగడ లాంటి బట్టలు ధరించి హడవిడిగా తిరుగుతున్నారు.

మోహన్ రెండు చేతులతో తలమధ్య నొక్కిపెట్టి గడియారాన్ని చూస్తూ, అశ్రుపూరిత నేత్రాలతో దిక్కులు వెతుకుతున్నట్లు, వెఱ్ఱివాడిలాగ వున్నాడు. అప్పుడే కర్టెను తొలగించి థియేటరునుండి వస్తున్న సునంధను కలుసుకొన్నాడు.

మోహన్! మీకేం భయంలేదు, ఆవిడకి తగిన ఏర్పాట్లుచేస్తున్నాము, మీరు భయపడకండి. ఈ కాన్పు అతి కష్టం, ఎన్నివిధాలు నీకు నచ్చచెప్పేను. 'అనూరాగ' మయికి దారిచూపించమని కానీ అందుకు అంగీకరించక ఇప్పుడు బాధపడితే ఏం లాభం?

చూడు మోహన్! ఇప్పటికైనా మించిపోయింది లేదు. మన [illegible] సంసారం ఎంత చక్కగా 'మూడు పువ్వులు, ఆరు కాయలుగా' పూసి సుఖంగా జీవిస్తున్నారు. ప్రభుత్వంవాళ్లు మనకి ఎన్నివిధాల సౌకర్యాలు ఏర్పాటుచేస్తున్న సరే మీ మగవారి పట్టుదలతో స్త్రీ జీవితానికే ముప్పు తెస్తున్నారు. మీకేం పోయింది, ఇంట్లో అన్ని కష్టాలను ఎదుర్కొనేది స్త్రీయేగా! మోహన్ మనం చదువుకున్న రోజుల్లో ఎంతో చలాకీగా, హుషారుగా, ర్యంగా అన్నింటికి ముందంజ వేసేవాడివి ఎందుకింత బేలవై పోతున్నావు. కాలేజీ డిబేట్లలో మాట్లాడవలసినప్పుడు 'కుటుంబ నియంత్రణమీద' ఎంత చక్కగా రూపొందించి ఇతరుల మనస్సులకు ఆకట్టుకొనేలా, వాళ్ళ హృదయం కరిగేలా మాట్లాడి ఎంతమంది సంసారులకు దారిచూపించి నలుగురిలో గొప్ప పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న నీవు ఈ రోజు అది పాటించక పోవటం గొప్ప ఆశ్చర్యకరంగా వుంది. రెండవది ఇంతగా బాధపడి ఆమెను ఇన్ని ఇబ్బందులు పెడుతున్నందుకు చాల బాధపడుతున్నాను మోహన్! ఇంతమంది పిల్లలకు ఎలా చదువులు చెప్పించగలవు. మగవాడు పుడతాడని ఆశపెట్టుకొని రాధను ఇబ్బంది పెట్టేవు. నువ్వు అప్పుల పాలవుతున్నావు. ఈసారి కూడా ఆడపిల్ల పుడితే ఏం చేస్తావు?

చూడు మోహన్! నీలాగే మా ఫ్రెండు (వన్నెల) కూడా ఆమె భర్త ఎన్నివిధాలు చెప్పినా ఆడపిల్ల కావాలన్న ఆశతో భర్త ఆపరేషన్ చేసుకుంటానన్నా వినకుండా ఇప్పటికి ఆరుగురు పిల్లలకి తల్లి అయింది. దాని ఆరోగ్యం చూసుకోడానికి కూడా టైము చాలటం లేదు. భర్తను సుఖ పెట్టలేకపోతున్నది. పిల్లలకి తగిన సంరక్షణలేదు. తెల్లవారితే హాస్పటలుకు వస్తేగాని రోజులు గడవటం లేదు. ఆయన ఎంత ఉదార స్వభావం కలవాడయినా లేమిని ఓర్చలేక పోతున్నాడు.


ఎన్నివిధాల ప్రయత్నించినా సరే రోజు రోజుకి సంసారం పెరగటంతో వారిద్దరి మధ్యా కలతలు ఏర్పడాయి. ఆదాయం తక్కువ, ఖర్చులు జాస్తి అయింది. చివరికి అప్పులు పాలయినారు. మోహన్ 'పూలబాటలా నడువవలసిన జీవితాలు మోడుబారి పోతున్నాయి' అందుకే ప్రభుత్వంవాళ్ళు 'ముగ్గురు' బిడ్డలవరకు కలగ జేసేరు. దాన్ని మనం సద్వినియోగ పరచుకుంటే మన పిల్లలకి కోరింది పెట్టగలం. భార్యా, భర్తలమధ్య రభసలు జరగకుండా ఆనందంగా సాగుతుంది. ఇప్పటికైనా మించిపోయింది లేదు. నువ్వు ఆపరేషన్ చేయించుకో ఆమె ఆరోగ్యం బాగుపడాలంటే ఇదే మార్గం. అనూరాధకి మళ్ళీ కాన్పు కలిగిందంటే పెద్ద ప్రాణానికే ముప్పు వస్తుంది. ఇప్పటికే ఆమె శరీరంలో చాలా బ్లెడ్ తరిగి పోయింది. అవసరంవస్తే బ్లెడ్ కూడా ఎక్కించవలసి వస్తుంది, ముందే జాగ్రత్తపడు.

లే! మోహన్! చూడు ఆ పసికందుల ముఖం చూస్తే నాకు జాలివేస్తుంది. అన్యాయంగా వాళ్ళను బాధపెడుతున్నావు. నువ్వు బాధపడుతున్నావు. మోహన్! నీ భార్యకి ఏం భయంలేదు, నా శాయశక్తులా, చేసి మళ్ళీ నీ అనూరాధని నీకు ఇచ్చే బాధ్యత వహిస్తాను: ఆ పైన భగవంతుడి దయ, నీ పిల్లల అదృష్టం. అని సునంద ఆపరేషన్ రూమ్‌లోకి ప్రవేశించి తలుపు మూసింది

* * * *

మోహన్ సునంద వెళ్ళిన దిక్కుగా చూస్తు అప్పటివరకు ఆమె బోధలు విని ఆవే తిరగవేస్తు పాతస్మృతులు తవ్వు కోటానికి ప్రయత్నిస్తున్నాడు. కానీ అతని మనస్సు ఎంతోదూర తీరాల్లో ప్రయాణం సాగిస్తున్నది. ఆ సమయంలో అనురాధకి చేయబోయే ఆపరేషన్ గురించి తలచుకుంటే అతని హృదయంలో రైళ్ళు పరుగెత్తినట్లు అనిపించింది. పిల్లల్ని దగ్గర కూర్చోబెట్టుకొని నేత్రాలనుండి కన్నీటి చిందులు రాల్చేడు. అవి చెక్కిళ్ళ గుండా దారకట్టి క్రిందపడకుండా అక్కడే ఆరించిపోతున్నాయి. ఆ రోజు తన గత జీవితాన్ని తవ్వుకోటానికి అవస్తలు


# విఘ్నేశ్వర్



లోతు బావిల

## జెట్

పంపులు

*

భూమిలోని లోతు బావిలకు మరియు పెద్దబావిలకు అన్నింటికి సరిపోవును.

*

దీన్ని బావిలపై అమర్చ వచ్చును. ఇప్పుడు 1 హెచ్. పి. నుంచి 5 హెచ్. పి. వరకు దొరకును.

*

తయారించువారు

శ్రీ విఘ్నేశ్వర్ ఇండస్ట్రీస్
పాపనాయకన్ పాలెం,
కొయంబత్తూరు-18.

పడ్డాడు. అతని శరీరమునే కప్పేసు మెంయిన్ హాల్లో ఫేన్లమధ్య వదలి మనస్సు అనే జ్యోతి అనూరాధ రూమ్ లోకి ప్రవేశించి బెడ్డుచుట్టూ పరిభ్రమిస్తున్నది. ఆలోచనల్లో మునిగిపోయేడు. ఆ సమయంలో అతనికి వినిపించింది అనేక పసికందుల రాగాలాపనలు వినిపిస్తున్నాయి.

హే! భగవాన్! ఇంతమందిని పుట్టించి ఇన్ని బాధలు పెట్టేకన్న నీసృష్టిని ఆపరాదా! వాళ్లను ఎందుకు పుట్టించడం. అయినా ధనవంతులకు బిడ్డలులేకుండా, దరిద్రులకు కుచేల సంతానము ఎందుకు ప్రసాదిస్తావు తండ్రి, వాళ్లను పెంచలేక ఎన్ని అవస్తలు పడుతున్నాము. అయినా భగవంతుడు 'నారుపోసినవాడు నీరుపోయక మానడని' మన పెద్దలు ధైర్యంగా చెప్తే ఈనాడు ఆ భగవంతుడు ఏమయినట్లు? లేక ప్రభుత్వంవల్ల న్యాయమూర్తివై జనసంచారాన్ని తగ్గిస్తున్నావా? ఎంతయినా నీ లీలలుకదా?

తాను చదువు కుంటున్న రోజుల్లో సునందను ప్రేమించేడు సునంద అంగీకరించలేదు. తాను డాక్టరు చదివి దేశంలో కొంతవరకు జాఢ్యతలు తొలగించి ఎన్నో 'చిగురించని జీవితాలకు' సహాయంచేసి చిగుర్చునట్లు చెయ్యటమే తనధ్యేయమని ఇటువంటి ఆశలు తనమీద పెట్టుకోవద్దని చనువుగా మందలించింది. ఆనాటి సునంద తన భార్యకే ఆపరేషన్ చేసేరోజు వస్తుందని తను సునందను కలుసుకుంటానని ఎన్నడు తలవని తలంపు జరిగింది.

* * * *

ఒక రోజు సాయంత్రం మోహన్ బీచికి వెళ్లేడు. తను మొట్టమొదటి సారిగా చూసింది దేవకన్యలతో పోటీ పడుతున్న, వయ్యారంగా వంపులు తిరిగే తెల్లటివస్త్రాల్లో అపరంజిలో చందమామ చల్లటి వెన్నెల్లో శిలా ప్రతిమలాకూర్చున్న శిలావిగ్రహాన్ని జూసి, ఇంతకుముందెన్నడు ఇటువంటి అందాలరాశిని చూడనందుకు మురిసిపోతూ సునందకంటే ఎన్నిరెట్లు అందాలొలికించే ఆ స్త్రీని చేరుకున్నాడు.

పాపం, ఆమె ఎందుకో శూన్యంలోకి చూస్తూ జలజల కన్నీరుకారుస్తు మూగవానిలా ఒంటరిగా కూర్చుంది.

ఆమెను చేరుకున్నాడే కాని, చూడగానే మాటలు కరువయ్యేయి. కొంతసేపయిన తరువాత కష్టసుఖాలు అర్థం చేసుకున్నారు. ఆ రోజునుంచి ఒకరి కొకరు సన్నిహితులయినారు. చివరికి ప్రేమాగా మారింది. నేటినుంచి గాధ జీవితంలో కొత్త వెలుగువచ్చినందుకు, గతించిన తల్లిని ప్రార్ధిస్తూ, సవతితల్లి జ్ఞాపకమొస్తే కన్నీటిచిందలుపురాల్చి యిసుకను తడిపింది. మోహన్ ఆమె మృదు హృదయంల్లో గుచ్చుకున్న ముల్లు బయటకు తీసి తల్లిదండ్రుల ఇష్ట ఇష్టాలకి మంచి ముహూర్తాన్న వివాహం చేసుకున్నాడు.

అనూరాధ మెట్టినింటికి వచ్చిం దగ్గరనుంచి వాళ్లింట్లో అన్నివిధాలా ఎప్పుడూ, ఆనందంగా నందన వనం విరిసింది. అందరిలో మంచిపేరు ప్రతిష్ట తెచ్చుకుంది.

మోహన్ కాకినాడలో చదువు పూర్తిచేసి అక్కడే వుద్యోగప్రయత్నాలు చేసేడు. అతి కష్టంమీద జాబు సంపాదించేడు. భార్యవచ్చిన వేళావిశేషాలకు లోలున


చిరకాల మన్నిక - అతి ప్రకాశవంతమైనది - నవీన పనితనము - చక్కని అమరిక




నావెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,

విశిష్టతకు ప్రసిద్ధి చెందినది,

మా వజ్రములకు గ్యారంటి ఇవ్వబడును

: తయారించువారు:

NOVEL DIAMOND WORKS

WEST RANI St., :: TIRUCHIRAPALLI-8.

మురిసిపోతూ ఎటువంటిసమయాల్లో కూడా ఆమెమనస్సు బాధపెట్టలేదు. అనూరాధను తన ప్రాణకీ సదంగా చూసుకొంటున్నాడు.

కొంతకాలం వరకూ వాళ్ళ సంసారాలు ఎటువంటి కష్టాలు లేకుండా ఆనందంగా గడిచిపోయింది. కాలం ఎంతో తొందరగా గ॥ మీద దొర్లిపోయినట్లు కన్ను మూసి తెరిచినంతల్లో జరిగిపోయింది.

అనురాధ తల్లి కాబోతున్నది. ఈ విషయం చెప్ప వలసిన సమయం వచ్చినా చెప్పలేకపోయింది. సిగ్గు ముంచు కొచ్చింది. ఎంత తనలో దాచుకుందామన్న దాగనియ్య లేదు.

ఆ రోజు మోహన్ ఆఫీసునుంచి ఎంతో తొందరగా వచ్చేశాడు. ఆఫీసులో ఎన్ని పనులున్నా వాటన్నంటిని రేపటికి వాయిదా వేసి అనురాధతో పిక్చరుకి వెళ్లాలని అనిపించి అప్పటికప్పుడు సెలవుతీసుకొని చిన్న పిల్లవాడిలా గట్టిగా ఈలలు వేసుకుంటూ చిరునవ్వు నిండే ముఖంతో రెక్కలు కట్టుకొని వాలేడు.

అప్పటికి రాధ వాంతులు చేసుకుంటున్నది. మోహన్ తల్లి (శాంతమ్మ) హడావిడి పడుతూ ఆమెలో నాన్నమ్మను కాబోతున్నాననే సంతోషం ఆమె ముఖ వర్ఛసలు తెలుపుతున్నాయి.

తండ్రి 'రామారావుగారు' మీసాలు మెరిపెడుతూ తను తాతను కాబోతున్నానని సం షంలో ముసలి వాడు తన ఎదుటనున్న ముద్దుక్రిష్ణ హాన్ని మనవుడుగా వూహించి చిన్న వాడితో చెప్ప టూ ఆనంద పరవశులయినారు.

ఆనందంలో తేలిపోతూ వస్తున్న మోహన్‌కి ఇదేమి కనిపించలేదు. మొదటిసారిగా తన భార్య ముఖారవిందము నలిగిపోయిన గులాబిపువ్వులా కనిపించింది. అనురాధకి ఏ విధమయిన బాధ కలిగిన తను చూస్తూ ఊరుకోలేడు. అతని అంతరంగింకంలో జ్వాలలు రేగినట్లు అనిపించేయి. సంతోషాన్నంతటిని నేలపాలు చేసి ఒక్క అంగలో భార్యను సమీపించేడు. ముఖాన్ని దోసిట్లోకి తీసుకొని అలాటంమీద నాట్యం చేస్తున్న ముంగురులు సవరిస్తూ!

ఆహా! నీకేం అయింది, అమ్మ అలా ఆరాటపడుతున్నది. చెప్పు రాధా నీకేం భయంలేదు. వెంటనే హాస్పటల్‌కి తీసుక వెళతాను. అమ్మా, ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకూడదు, ఏం ఇంత బాధ పడకపోతే నాకు ఫోన్ చెయ్యలేక పోయావా? నేను ఈ రోజు సెలవు తీసుకొని అనుకోకుండా వచ్చేను కనుక సరిపోయింది. లేకపోతే నువ్వు ఈలాగే బాధపడేదానివి. ముసలివాళ్లకు తెలియకపోతే నువ్వైనా మన రంగన్న చేత ఫోన్ చేయించలేక పోయావా? చెప్పు రాధా నీకేం ఒంట్లో బాగులేదా. ఎన్నో విధాల ప్రాధేయపడినట్లు అడిగేడు.

భర్త అనురాగానికి లోలోన మురిపోయింది. ఆతని గాబరాకి నవ్వువచ్చినా ఎటువంటి సమాధానం చెప్పకుండా పెదవులమీద చిరునవ్వు నిలిపి అతన్ని వదిలించుకుని దూరంగా నిలబడింది.

మోహన్‌కి ఇదేం అర్ధం లేక, మొదట భార్యమీద కోపంవచ్చినా పైకి తెలియనియ్యక అనురాధ వెళ్ళిన దిక్కుగా చూస్తు రాధా......రాధా......గట్టిగా పిలిచేడు.

వీళ్ళ సంభాషణ అప్పటివరకూ వింటున్న శాంతమ్మ కోడలు వెళిపోయింతరువాత గదిలోకి వచ్చి-

ఓరి పిచ్చివాడా! చిన్నప్పటినుంచి ఒక్కలాగే వున్నావు, పెళ్ళయినా గాని మారలేదు. అంతా తొం

Tel : "TWINBIRDS" Phone : 818

P.V.S. KNITTINGS
TRADE MARK
TIRUPUR.

Regd : No. 258559

Use Always our
P. V. S. "TWINBIRDS" (R)
AND
"Tower Knitting Mills"
Banians.

MFGR'S
P. V. S. KNITTINGS
16/12, AZAD ST., : : TIRUPUR-1.

దరే! అమ్మాయి. ఏమయింది! ఏమిటి చెబుతుంది. అసలే సిగ్గు అందులోకి మరీ అంత గాభరా పెడితే ఎలా చెబుతుంది. మేము నాయనమ్మ తాతయ్యలం కాబోతున్నాము. కాంతమ్మ మురిసిపోతూ కొడుకుని దగ్గరగా పిలిచి రహస్యంగా చెప్పింది. అందరూ ఆనందం పంచుకొన్నారు.

మోహన్‌కి ఈ విషయం తెలియగానే ఒక్క క్షణంలో రాధ గదిలోకి వచ్చేడు.

భర్త రాకను గమనించిన రాధ సిగ్గుతో నిరపరాధిలా తలవంచుకు నిల్చుంది.

రాధా! నాకు చెప్పకుండా దాచి నీవు దాగుడు మూతలాడుతున్నావు కదూ! అమ్మ దొంగ ఎన్నాళ్ళని దాద్దామనుకున్నావు.

అనూ! ఈరోజునుంచి బరువు వస్తువులు ఏమీ మొయ్యకూడదు తెలుసా!

పోండీ! మరీ అంత సుకుమారం అయితే లాభం లేదు సుమండీ! మనకి పుట్టబోయే పిల్లలు బలంగా పుట్టరు తెలుసా? అంటూ కిలకిలా నవ్వింది.

వాళ్ళ సంభాషణ విన్న కాంతమ్మ తన జన్మసార్థకమయినందుకు మురిసిపోతూ తనకు మనుమరాలు పుట్టాలని మొదట ఆడపిల్ల పుడితే లక్ష్మీదేవి అని వూహించుకుంటూ ఆవిడకు ఆడపిల్లలు లేక పోబట్టి ఆ ముచ్చట కూడా తీరుతుందని ఉబలాట పడిపోతున్నది.

* * * *

రాధా! ఇంకా తయారు కాలేదా? అబ్బబ్బ ఈ ఆడవాళ్ళకు ఎక్కడకేనా వెళ్ళాలన్నప్పుడు రెండు గంటలు ముందుగా చెప్పినా తయారు కారు కదా?

వస్తున్నానండీ! మరీ... అంత తొందర పడితే ఎలాగ, మహామగవాళ్ళు తొందరగా తెమిలిపోయినట్లే,

అలా సంభాషణ పెరుగుతుండగా కాంతమ్మ కొడుకు దగ్గరకి నెమ్మదిగా వచ్చి ఏంరా! బాబూ, కోడలు వట్టి మనిషి కూడా కాదురా! ఇంత మంచులో సినిమా కెందుకురా! అమ్మాయి రానన్న ఇబ్బంది ఎందుకు పెడతావు.

అమ్మ! నువ్వు దీన్ని మరీ పసిపిల్లలా చూస్తే ఏం లాభం లేదు సుమ!

పోనీలేరా! కోడలైనా, కూతురైనా అదేకదరా! నేను చాల అదృష్టవంతురాలని అందుకే నాకు అలాంటి ఉత్తమురాల్ని భగవంతుడు ప్రసాదించేడు:

అత్తగారి పొగడకు అనూ రాధ మురిసిపోతూ హేండ్ బేగ్ పట్టుకొని మెడ మెట్లు దిగింది.

హూ......అమ్మాయిగారు ఇప్పుడు బయలుదేరితే టికెట్లు బాగా దొరుకుతాయి. పద, పద ఇప్పుడే షష్ఠి కొట్టింది, అంటూ తొందరపెడుతూ స్కూటర్ స్టార్ట్ చేసి వస్తానంటూ బయలుదేరేడు.

కొడుకు కోడలు వెళ్ళిన దిక్కు ` చూసి సంతోషంలో మునిగిపోయింది.

* * *

మధ్యాహ్నం 12 గం॥ అయింది. రాధ నొప్పులతో బాధపడుతున్నది. ముసలి వాళ్ళిద్దరు ఏమీ తోచక ఆరాటపడుతున్నారు. ఇంతలో రంగన్న మోహన్‌కి ఫోన్ చేసేడు.

ఫోన్ అందుకోగానే వెంటనే వచ్చేడు మోహన్. అప్పటికి కొంచెం నులువుగా వుంది. రాధా! నువ్వేం భయపడకు. నా క్లాసుమేటు మిస్ సునంద ఫెమిలీ ప్లేనింగ్ డాక్టరుగా పనిచేస్తున్నది. చాల పేరు పొందింది. నిన్ను తప్పకుండా ఆ ఆసుపత్రిలో జాయిన్ చేస్తాను. అని ధైర్యం చెప్పేడు.

మరునాడు ఉదయం అతను రంగన్న చేత ఆఫీసుకు ఫోన్ చేసి రాధను హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళేడు.

అమ్మగారూ! మీకోసం ఎవరో వచ్చేరమ్మ అంటూ యాదగిరి రూమ్‌లోకి వెళ్ళేడు.

లోపలికి పంపించమని చెప్పి తన పనిలో నిమగ్నమైంది సునంద.

మోహన్, రాధ లోపలికి ప్రవేశించేడు.

'గుడ్ మార్నింగ్ సునంద'

'గుడ్ మార్నింగ్' అంది సునంద, చాల రోజులకు కలుసుకున్నాం. ఈ ఊళ్ళోనే వుంటున్నారా! అరే నిలబడే వున్నారు. కూర్చోండి అంది ఆమె.........

సునందకు ఎదురుగా కూర్చుంటూ తన ప్రక్క సీటులో కూర్చోమని రాధకు చెప్పి ఆమె నా భార్య మిస్ రాధాదేవి.

నమస్తే అని రాధ చెప్పింది.

ప్రతి నమస్కారం చేసింది సునంద.

సునంద! మనం కాలేజీలో చదువుతున్న రోజుల్లో నువ్వు అనుకున్న విధంగా మరుగు పడిపోయిన జీవితాలను ఎంతగా రూపు దిద్దుతున్నావు. నాకు చాల ఆనందంగా వుంది. ఈమెను నీదగ్గర చూపించాలని నాకు అనిపించింది. అందుకే తీసుకు వచ్చేను. ఎంత ఖర్చు అయినా ఫర్వాలేదు. డాక్టర్ మీకు నేను ఒక్కరినే అప్పచెప్పుతున్నాను. తిరిగి ఇద్దరిని అప్పజెప్పాలి, సుమండీ! చిరునవ్వు విసిరేడు మోహన్.

సునంద, రాధను హాస్పటల్లో జాయిన్ చేసింది.

మోహన్ ఇంటికి వచ్చేడే కానీ అతని మనస్సు రాధకోసం పరితపించిపోతున్నది. ఆమెకోసం వేయికళ్ళ తో

చుకొని ఉదయం 7 గం॥ ఎంత తొందరగా దొర్లిపోతాయా అని కలలు గంటూ నిద్రలోకి జారుకున్నాడు.

* * * *

తెల తెల వారుతున్నది. బాల భాస్కరుడు కొండల మాటునుంచి పొంచి చూస్తున్నాడు. శీతాకాలం అవటం చేత మంచు బిందువులు నేలమీద ముత్యాల్లా కనిపిస్తున్నాయి. మోహన్ పెందలాడే లేచి హాస్పటల్‌కి వెళ్ళేడు.

అతను రాధగది దగ్గరికి ప్రవేశించేసరికి కార్, కార్ మన్న శబ్దం వినిపించింది. అతని ఆనందమునకు అంతు పట్టలేక ఎంత త్వరలో తన బిడ్డను చూసుకుంటానా అని అల్లాడి పోతున్నాడు.

డా॥ సునంద చేతులు తుడుచుకుంటూ బయటకు వస్తూ మిస్టర్ మోహన్ ఆడపిల్ల పుట్టింది. అచ్చు పోలికలన్నీ నీవే అని అతన్ని లోపలికి తీసుకు వెళ్ళింది.

రాధ పాపను పక్కలో పడుకో బెట్టుకొని వుంది.

ఈ వార్త తెలియగానే రాధ అత్తగారు, మామగారు ఇంటికి మహాలక్ష్మి పుట్టిందని ఎంతగానో మురిసి పోయేరు.

ఆమెను ఐదురోజులవరకూ హాస్పటల్‌లో ఉంచేరు. రాధకి ఎటువంటిలోటు కలగకుండా ఆఫీసుకు సెలవు పెట్టి ఇంటిపట్టునే ఉంటూ ఏ వేళకు కావలసిన వస్తువులు ఆవేళలకు అందిస్తు అతిజాగ్రత్తగా చూస్తున్నాడు మోహన్. రాధను డిస్చార్జి చేసే రోజు వచ్చింది. సునందకు, రాధకు ఎంతో పరిచయం ఏర్పడింది వారిద్దరిలో స్నేహలత నాటుకు పోయింది.

సునంద! రోజు పాపను చూట్టానికి వస్తావు కదూ!

అదేంటి రాధా: రమను చూస్తుంటే నాకు విడిచి పెట్టాలని లేదుసుమా చూడే ఎంత బొద్దుగా వుందో ముద్దు లొలికే ఆ చిన్నారి ముఖం ఎంత అందగా వుందో తప్పకుండా రోజూ సాయంత్రం వస్తాను. నాకేం అభ్యంతరం లేదు.

రాధ, మోహన్ రమతో కలసి ఇంటికి వచ్చేసారు.

మోహన్‌కి పిల్లలంటే ఎంతో ముద్దు అందుకే ఆఫీసు నుంచి రాగానే రమని ఎత్తుకొని ముద్దులాడితే కానీ ఏపని చెయ్యడు. రమ అంటే ఆ ఇంట్లో అందరికీ ముద్దే.

మరికొన్నాళ్ళకు ఉమ-పుట్టింది. ఆడపిల్ల పుట్టేవేళా విశేషాలను బట్టి మోహన్ తల్లి కాలగర్భంలో కలసి పోయింది.

తల్లికన్న ఎన్నో రెట్లుఅల్లారు ముద్దుగా చూసుకున్న అత్తగారు పోయేరన్న దిగులు రాధకు ఎక్కువయి పిల్లల పట్ల శ్రద్ధ చూపటం మానేసింది.

మోహన్‌కి తల్లిపోయిందన్న దిగులువున్న పిల్లలకి ఏలోటు జరిగినా ఒప్పుకునే వాడుకాదు.

కొంతకాలం గడిచింతరువాత మళ్లీ రాధ గర్భవతి అయింది. ఈసారి అయినా మగపిల్లవాడు పుడతాడని ఎంతో ఆశపెట్టుకుంది. ఈసారి పురుడయిన తరువాత భర్తను ఆపరేషన్ చేయించుకో మందామని చెప్పాలన్న ఉబలాటం రాధకు కలిగింది. కాలచక్రం ఎంత త్వరగా తిరిగిపోయిందో ఆమెకు 9 నెలలు నిండిపోయేయి. హాస్పటల్లో జాయిన్ చేసేడు. మళ్ళీ ఆడపిల్లే పుట్టింది. కానీ రాధకు ఒంటిమీద తెలివిలేదు

మోహన్ ఎదురు చూస్తుండగా సునందవచ్చి మోహన్! ఆమెకు తెలివిరావటం కొంచెం ఆలస్యం అవుతుంది. నువేం భయపడకు. నా కర్తవ్యం నెరవేర్చాలి కనుక చెబుతున్నాను. ఇప్పటికే రాధ చాల నీరసంగా వుంది. ముగ్గురు పిల్లలు పుట్టేరు కదా ఈసారి ఇక ఆపరేషన్ చేయించుకోకూడదూ?


గ్రాంమ్స్:-"జైవర్ధన్" ఫోన్. 23980

# నవమణి & కంపెని

* ఎలెక్ట్రిక్ మోటార్లు
* సెంట్రిఫ్యూగల్ పంపులు
* మోనో బ్లాక్స్
* టెక్స్టైల్ మెషినరి విడిభాగములు

తయారించువారు.

4/457, పాపనాయకన్‌పాలయం,

కోయంబత్తూరు - 18.

చూడు సునందా! పుత్రుడు 'పున్నమ నరకమునుండి తప్పించుతాడని' మన పెద్దలు చెబుతారుకదా, కొడుకు లేరుకదా అప్పుడే ఆపరేషన్ చేయించుకుంటే ఎలా!

మోహన్! నువ్వు చదువుకున్న వాడివయికూడా ఇటువంటి పాతకాలం నాటి పచ్చినమ్మకాలు పెట్టుకుంటే లాభం లేదు. భగవంతుడు నీకు మళ్ళ ఆడపిల్లనే ప్రసాదిస్తే ఏం చేస్తావు.

మోహన్‌కి ఆమె మాటలు వినటానికి ఇష్టపడలేదు. ఆమెమాటలు పెడచెవిని పెట్టి రాధకు తెలివిరాగానే వచ్చేసాడు.

* * * *

ఒక రోజు సాయంత్రం మోహన్ సరదాగా పిల్లలతో ఆడుకుంటున్నాడు. ఆ ఆదను చూసుకొని రాధ భర్తను సమీపించింది.

ఏమండీ! సునంద చెప్పింది కూడా నిజమేకదా! ఇంతటితో ఆపుతే బాగుండును. ఇప్పటికే వరుసగా ఆడపిల్లలు పుట్టేరు. వాళ్ళను చదివించి పెద్దవాళ్ళని చేసి అత్తవారిళ్ళకి పంపాలంటే ఎంతో డబ్బుకావాలి. ఇప్పటికే చాల అప్పులు పాలయినాము నామాట వినండీ, ఆపరేషన్ చేయించుకోండి. ప్రభుత్వంవాళ్ళు ఇచ్చిన సదుపాయాలు వినియోగించకుండా తరువాత బాధపడితే లాభంలేదు కదండీ భర్తకు ఎన్నోవిధాల నచ్చ చెప్పింది.

అతనికి ఎంత చెప్పినా మోహన్ అంతరంగికం ఒప్పుకోనియ్యలేదు. చూడు రాధా! డాక్టర్ల వద్ద పోతే వాళ్ళు అలాగే చెబుతారు. వాళ్ళు మన బరువేం మొయ్యరుకదా మన ఇష్టం మనపిల్లలకి ఆ మాత్రం పోషించుకోగల శక్తి సామార్థలు లేవా? ఈనాటి బాలికలే రేపటి పౌరులు అవుతారు. బాలికలే లేకపోతే పౌరులెట్లా అవుతారు ఇక నెప్పుడూ ఇలాంటి ప్రస్తావన నాదగ్గర ఎత్తకు.

రాధ భర్తకు ఎన్ని విధాల చెప్పినా లాభం లేక పోయింది. ఆమెకు ఒక కాన్పుకన్న ఒక కాన్పు కష్టంగా ఉంది. ఇప్పటికి వరుసగా నలుగురు ఆడపిల్లలకి తల్లి అయింది.

ఎల్లప్పుడూ...మా స్పెషల్ క్వాలిటీ....
- మాచ్ లెస్-60's ఇంటర్ లాక్
- కూల్-అమెరికన్,
- బ్యూటి-ఇజిప్షియన్,

బనియన్లనే వాడండి.

POWER BANIANS
REGD. NO. 230880:B.
TRADE MARK
PHONE: 810.

POWER HOSIERIES
DHARAPURAM ROAD
TIRUPUR-4 (S.I)

ఇదిగో...
మీకు హాయినిచ్చే
'బ్రైట్ లుక్ బ్రేసరీస్'



Bright Look
BRA

తయారించువారు

Bright Look Brassieres Co.,
14-A Raja St., : : TIRUPUR-4.

ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న మామగారు కూడా పండుటాకులా రాలిపోయేరు. తండ్రికూడా ఎన్నివిధాల కొడుకు నచ్చజెప్పేడు. అప్పట్లో మోహన్‌కి ఎవరిమాటలు నచ్చలేదు. అతను చాల అప్పులపాలయినాడు. పిల్లలకు ఎటువంటి లోటు కలుగకుండా చూసుకుంటానని ఆనాడు ప్రగల్భాలు పలికిన మోహన్ ఈనాడు తన పిల్లలకి తగిన సదుపాయాలు చెయ్యలేక అవస్తలు పడుతున్నాడు [illegible]ంటి బాధలు పడుతూ సంసారాన్ని ఈదలేక భాదపడుతున్న మోహన్ తన మిగిలిన ఇద్దరు చెల్లెళ్ళకు పెళ్ళిచేసి పూర్తిగా ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యాడు.


ఎన్నిబాధలు పడుతున్న సరే మగవాడు పుట్టాలనే ఆశ తనలో నాటుకు పోయింది. భార్యమీద చిరాకు పడితే తనకు దూరం అవుతే తను భరించలేక ఎంతగానో కుమిలిపోతున్నాడు. తన పట్టుదలకు తానే బాధపడుతున్నాడు. అతను అనుకొన్న విధంగా మళ్ళా రాధ గర్భవతి అయింది. అతను వూహించిన విధంగా రోజులు గడవటంలేదు. రోజు రోజుకి భార్యముఖంలో కళావిహీనం కనబడుతున్నాయి. ఆమెలో తన శక్తినంత పిల్లలకే దారపోసింది. ఈసారి భార్య ప్రాణానికే నష్టం కలిగిందన్న సంగతి గ్రహించలేదు.

భర్తకు ఎన్ని విధాల చెప్పినా తన పట్టుదల విడవలేదు. కాని బిడ్డల భవిష్యత్తు తను చూస్తూ పాడుచేయటం ఇష్టపడలేదు. ఇప్పటికే పిల్లలు చాలవరకు అనారోగ్యానికి బలి అయ్యేరు. అందుకే ఈసారి గర్భవిచ్ఛిన్నం చేసుకోవాలన్న ఉద్దేశంతో భర్తకు తెలియకుండా నాల్లు నెలలు గర్భవిచ్ఛిన్నం మాత్రలు చేసుకుంది.


మోహన్ ఆమెపడుతున్న భాదను చూడలేక హాస్పిటల్ జాయిన్ చేసేడు. ఆపరేషన్ చేసి సునంద డోర్ తెరచుకుంటూ బయటకువచ్చి సారీ మిస్టర్ మోహన్ అని కన్నీటి బిందువులు రాల్చి ప్రక్కరూమ్‌లోకి వెళ్ళిపోయింది.

రాధా! నన్ను అన్యాయం చేసి వెళ్ళిపోయావా! రాధా! మన పిల్లలు నీకోసం వచ్చేరు. ఒక్కసారి చూడు రాధా నీమాట ఆనాడే వింటే నువ్వు నాకు దక్కేదానివే! కాని సునంద మాటలు కూడ లక్ష్యపెట్టక మగపిల్లవాడు కావాలన్న పట్టుదలే నాలో రేకెత్తిందిరాధా! నిన్ను దూరం చేసి నేను ఎలా జీవించగలను నాడు పిల్లలకు అన్యాయంచేసి వెళ్ళిపోయావా రాధా అంటూ డెడ్ బాడీ మీదపడి పసిపిల్లాడిలా ఏడ్చేడు.

ఎలెన్ ELLEN మోటార్లు
మరియు
పంపులు
ఆంధ్ర ప్రభుత్వముచే అధికారము పొందియున్నది.



*Manufacturers of* :—
* Single Phase Motors. * 3 Phase Motors * Centrifugal Pumps. and * Domestic Pumps. * Domestic Mono Block



*for Particulars* :—
**ELLEN INDUSTRIES**
Peelamedu : : Coimbatore-4.
: బ్రాంచి :
ఎలెన్ ఇండస్ట్రీస్
7-8-177, ఘుష్ మండి
సికిందరాబాదు-3 (ఎ.పి.)